




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


## భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్‌కు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ విషెస్

**అమరావతి: ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**పారిస్ ఒలింపిక్స్‌లో భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్ కాంస్య పతకాన్ని సాధించడం ఆనందాన్ని కలిగించిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అమన్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రెజ్లింగ్ విభాగంలో మన క్రీడాకారుల ప్రతిభ ప్రశంసనీయమన్నారు. వినేశ్ ఫొగాట్ దురదృష్టవశాత్తూ ఫైనల్ పోటీకి దూరమయ్యారని చెప్పారు. అమన్ పతకం సాధించడంతో క్రీడాభిమానులు సంతోషంగా ఉన్నారని పవన్ కళ్యాణ్ తెలిపారు.


సంపుటి : 23 | సంచిక : 144 | ది. 11-08-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల: రూ. 1/-


## గొప్పతనం అనేది సంపాదించటంలో కాదు, దాన్ని సద్వినియోగం చేసుకోవటంలో ఉంటుంది

■ భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఉద్బోధ ■ గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు ఏ.శ్యామసుందర్ రెడ్డి ,డా. సి.రాధాకృష్ణా రెడ్డి ల విగ్రహాలను ఆవిష్కరించిన పూర్వ ఉపరాష్ట్రపతి. ■ విగ్రహాల ఏర్పాటు పరమార్థం... వారి స్ఫూర్తిని అందిపుచ్చుకోవటమే ■ వారిరువురూ ఆ రోజుల్లోనే మహిళలకు ప్రత్యేక కళాశాలను ఏర్పాటు చేయటం స్ఫూర్తిదాయకం ■ మహిళా సాధికారత దిశగా సమాజ దృక్కోణంలో మార్పు రావాలి ■ మహిళా సాధికారత ద్వారానే ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాల సాధికారత సాధ్యమౌతుంది





**గూడూరు, ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**గొప్పతనం అనేది సంపాదించటంలో ఉండదని, దాన్ని సద్వినియోగం చేసుకోవటంలో దాగి ఉంటుందని భారతదేశ గౌరవ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. సంపద పెంచుకోవటంతో పాటు సమాజానికి మనకు సంపాదనలో కొంత భాగాన్ని పంచటంలోనే నిజమైన ఆనందం దాగి ఉందని వారు పేర్కొన్నారు. గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల ఆవరణలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు ఏ.శ్యామసుందర్ రెడ్డి %డ%డా. సి.రాధాకృష్ణా రెడ్డి ల విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థినులతో కాసేపు ముచ్చటించిన ఆయన, కార్యక్రమంలో భాగంగా "మహనీయమూర్తి డా. సి.ఆర్.రెడ్డి" పుస్తకాన్ని ఆవిష్కరించారు. మహనీయుల విగ్రహావిష్కరణల్లోని పరమార్థం వారి జీవితాన్ని ముందు తరాలకు తెలుసుకుని, వారి స్ఫూర్తితో సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావటమే అని ఆయన పేర్కొన్నారు. గూడూరు లాంటి ఊర్లో ఆ రోజుల్లోనే ఓ మహిళా కళాశాల నెలకొల్పాలన్న ఈ మిత్రద్వయం స్ఫూర్తి ముందు తరాలకు ఆదర్శనీయమైనదన్న ముప్పవరపు వెంకయ్యానాయుడు, 1981లో 56 మంది విద్యార్థులు, 6 మంది ఉపాధ్యాయులతో ప్రారంభమైన కళాశాల ఈరోజు ఆదర్శనీయమైన స్థితిలో ఉండటం ఆనందదాయకమన్నారు. అల్లారెడ్డి శ్యామసుందర రెడ్డి వ్యాపారదక్షతను ప్రశంసించిన ఆయన, వారి పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడి పని చేసే తత్వం, చిత్తశుద్ధి కార్యదీక్ష వంటి వాటితో పాటు వారి నిరడంబరతను ఈతరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. బంగారానికి తావి అబ్బినట్లు శ్యామసుందర్ రెడ్డి కి సి.ఆర్.రెడ్డి మిత్రునిగా లభించటం, వీరిరువురి సారథ్యంలో వారి మానసపుత్రికగా కళాశాలను ప్రారంభించిన వారి క్రాంతదర్శనం ఉన్నతమైనదని పేర్కొన్నారు. మహిళా సాధికారతను అనేక కోణాల్లో ఆలోచించి, అర్థం చేసుకోవలసిన అవసరం ఉందన్న శ్రీ ముప్పవరపు వెంకయ్యానాయుడు, వ్యక్తిగత విశ్వాసాలు, విలువలు, వైఖరుల గురించి సమాజం ఆలోచించే తీరులో మార్పు రావాలని పేర్కొన్నారు. పురాణాలు మొదలుకుని భారతదేశంలో మహిళలకు ఇచ్చిన విలువ ఉన్నతమైనదన్న ఆయన, బ్రిటీష్ వారి పాలనా సమయంలో వివిధ కారణాల వల్ల మహిళలు వివక్షతకు గురయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ఇంకా మహిళపై హింస, అసమానతలు, వివక్ష, అత్యాచారాల వంటివి అక్కడక్కడా చోటు చేసుకోవటం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, ఈ పరిస్థితి మారాలంటే యువతకు భారతీయ సంస్కృతిని అలవాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బావి, చెరువు, వనం, మండపం, చలివేంద్రం, రావిచెట్టు, పుత్రుడు అనే పెద్దలు వివరించిన సప్త సంతానాల గురించి ప్రస్తావించిన ముప్పవరపు వెంకయ్యానాయుడు, సంతానం అంటే నలుగురికీ సేవ చేయటమనే విషయాన్ని శ్యాంసుందర్ రెడ్డి గారు గుర్తించి వారి మేనమామ, మేనత్తలకు నిజమైన సంతానంగా ఈ కళాశాల స్థాపన ద్వారా నిలిచారన్నారు. ఇలాంటి పెద్దల జీవితాలను యువత అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్న ఆయన, వారి జీవితాల నుంచి విజయాలను కాక, విజయం కోసం పడిన శ్రమను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గూడూరు శాసనసభ్యులు డా. పాశిం సునీల్ కుమార్, అఖిలభారత తెలుగు సమాఖ్య అధ్యక్షులు ఆచార్య సి.ఎం.కె.రెడ్డి, దువ్వూరి రమణమ్మ మహిళాకళాశాల అధ్యక్షులు ఎం.శివకుమార్ రెడ్డి, సెక్రటరీ , కరస్పాండెంట్ డా. కె. మెహర్ మణి సహా పలువురు ప్రముఖులు, విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో గ్రీన్ డేటా సెంటర్

■ ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్‌భారీ పెట్టుబడులు ■ ఏఐ ఆధారిత నెక్స్ట్ జెన్ సేవలను అందించే లక్ష్యం ■ దశలవారీగా దాదాపు రూ.3350 కోట్ల పెట్టుబడులు



**హైదరాబాద్, ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు భారీగా స్పందన లభించింది. ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటికే 11 కంపెనీలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. పలు సంస్థలు ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు, వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు అంగీకరించాయి. తాజాగా ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ లో 400 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.3350 కోట్లు) పెట్టుబడులకు సిద్ధపడింది. హైదరాబాద్‌లో నెక్స్ట్-జనరేషన్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్- పవర్డ్ గ్రీన్ డేటా సెంటర్ నిర్మించనున్నట్లు ప్రకటించింది. దశలవారీగా ఈ పెట్టుబడులు పెట్టనున్నట్లు తెలిపింది. అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్? బాబుతో సంస్థ సీఈవో, ఛైర్మన్ వెంకట్ బుస్సా సమావేశమయ్యారు. అనంతరం తెలంగాణలో తమ విస్తరణ ప్రణాళికలతో పాటు భారీ పెట్టుబడులను కంపెనీ ప్రకటించింది. గత ఏడాది ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ దాదాపు రూ.400 కోట్ల పెట్టుబడులకు తమ వార్షిక ప్రణాళికను ప్రకటించింది. ఇప్పుడు తమ ప్రణాళికలను భారీగా విస్తరించింది. 100 మెగావాట్ల అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ ను స్థాపించాలని నిర్ణయం తీసుకుంది. దీనికి దాదాపు రూ.3350 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది. ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఏఐ ఆధారిత గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవటం సంతోషంగా ఉందన్నారు. దీంతో భారీగా ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. అరమ్ ఈక్విటీ పార్టనర్స్ సంస్థ కొత్త డేటా సెంటర్ ఏర్పాటును మంత్రి శ్రీధర్‌బాబు స్వాగతించారు. ఇప్పటికే డేటా సెంటర్ హబ్‌గా ఎదుగుతున్న హైదరాబాద్ కు ఈ పెట్టుబడులు మరింత వృద్ధిని తెచ్చిపెడుతాయని అన్నారు. తమ సంస్థ నెలకొల్పే అధునాతన డేటా సెంటర్ తో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ సేవల మధ్య అంతరం తగ్గుతుందని ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్ సీఈవో, ఛైర్మన్ వెంకట్ బుస్సా అన్నారు. ఈ-సేవ, ఈ-పేమెంట్, ఈ -ఎడ్యుకేషన్ వంటి ప్రభుత్వ సేవలు అందరికీ అందుబాటులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు.

## చివరి వినియోగదారుని వరకూ ఇసుక అందుబాటులో ఉంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

■ ఉచిత ఇసుక విధాన అమలు ప్రభుత్వ లక్ష్యం ■ అధికారులు సమన్వయంతో పనిచేయాలి ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ లు సహకారం అందించాలి ■ కేవలం వినియోగదారుడు రవాణా ఖర్చులు మాత్రమే చెల్లించాలి ■ మైన్స్ శాఖలో పూర్తి స్థాయిలో ప్రక్షాళన చెయ్యడం జరుగుతోంది తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరు ■ మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆశయంతో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమలు చేస్తున్న దృష్ట్యా వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకుని వెళ్ళే బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఎక్సైజ్, మైన్స్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక సరఫరా విధానం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర తో పాటు మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎస్పి డి. నరసింహ కిశోర్, ఎమ్మెల్యే లు గోరంట్ల బుచ్చయ్య చౌదరి , బత్తుల బలరామ కృష్ణ , ముప్పిడి వేంకటేశ్వర రావు, ఆదిరెడ్డి శ్రీనివాస్, ఇంచార్జీ జెసి జి నరసింహులు, మైన్స్ ఏ డి ఎమ్. సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ సి ఈ పుల్లా రావు, ఎస్ ఈ ఎస్. శ్రీనివాస రావు, డి ఎల్ ఎస్ ఏ సభ్యులు , లారీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 47 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ పాయింట్ వద్ద, 71 లక్షల మెట్రిక్ టన్నుల డి సిల్టేషన్ పాయింట్ ఉచిత ఇసుక అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసిపై కొంత ప్రజల్లో అపోహలు ఉన్నాయి, వాటినీ పరిష్కారం చెయ్యాల్సి ఉందన్నారు. ఇప్పుడు నిర్మాణాలు చేపట్టి నిర్మాణ రంగ పురోగతిలో ఉండడం జరుగుతోందని తెలిపారు. అదే సమయంలో ఈ రంగంలో ఆధారపడ్డ వారి జీవన భృతి కూడా దృష్టిలో ఉంచుకొవడం జరిగిందన్నారు. లారీ అసోసియేషన్ సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒకటి రెండు నెలలు వేచి ఉంటే మీకు ప్రయోజనం చేకూరేలా సానుకూల నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అంత వరకు మీరు వేచి ఉండే దోరణి లో ఉండాలని కోరారు. తూర్పు గోదావరి జిల్లా పరిసర ప్రాంతాల నుంచి డిమాండ్ రావడం వల్ల ఇసుక డిమాండ్ రావడం గుర్తించామన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న ధరల కు అనుగుణంగా వినియోగ దారులకు ఇసుక అందించాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ఉచిత ఇసుక రవాణా, చివరి వినియోగ దారులకు చేరే ప్రక్రియ పై సమగ్రంగా సమీక్ష చెయ్యడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. కేవలం ఇసుక రవాణా ఖర్చులు మాత్రమే వినియోగదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, ప్రజల్లో ఉచిత ఇసుక రవాణా, లోడింగ్, తదితర అంశాలపై స్పష్టత లేకపోవడం వల్ల కొంత అపోహ ఉందన్నారు. వాహన రవాణా ఖర్చుల విషయంలో కూడా స్థిరమైన ధర నిర్ణయించాలన్నారు. పట్టా భూములలో ఇసుక విధానం పై మార్గదర్శకాలు జారీ కై సూచనలు చేశారు. ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు మాట్లాడుతూ, ఇసుక రవాణా చేసే వాహనాల బరువు విషయం రహదారుల సామర్థ్యం కు అనుగుణంగాహా దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఇసుక రవాణా చేసే వాహనం వేచి ఉండే సమయం తగ్గేలా క్రమబద్ధీకరణ చర్యలు తీసుకోవాలని కోరారు. మరిన్ని రీచ్ లు అందుబాటులోకి తీసుకుని రావడం, బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులకి పెండింగ్ సొమ్ము చెల్లించాలని కోరారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఇసుక వినియోగం దారులకు ఎటువంటి ఇబ్బందులకు లేకుండా సరఫరా చెయ్యాలన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ఉచిత ఇసుక సరఫరా పై ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో ఎన్ఆర్ఈజీఎస్ ప్రభుత్వ నిర్మాణ పనులకు ఇసుక లభ్యత ఉండాలన్నారు. ప్రభుత్వం ఏ ఆశయంతో ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టిందో ఆ దిశగా ప్రజల్లోకి ఆ సందేశాన్ని తీసుకెళ్లాల యంత్రాంగం పని చేయాలని సూచించారు. ఈ సమావేశం లో ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఇంచార్జి జేసీ, డిఆర్ ఓ జి. నరసింహులు, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ, ఆదిరెడ్డి వాసు, ముప్పిడి వెంటటేశ్వరరావు, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఆర్ డి ఓ కె ఎల్ జ్యోతి, ఆర్ వి. రమణ నాయక్ నాయక్ఇరిగేషన్ సి ఈ. పుల్లారావు, ఎస్ ఈ శ్రీనివాసరావు, మైన్స్ ఎ డి సుబ్రహ్మణ్యం డి ఎల్ ఎస్ కమిటీ సభ్యులు తదితతులు పాల్గొన్నారు.

## ఎస్ వి వైద్య కళాశాలలో ముగిసిన ఏపీ మెడికాన్ 14వ వార్షిక సమావేశాలు



**తిరుపతి ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల నందు వైద్య విద్య అధ్యాపకులకు, వైద్య విద్యా బోధన విభాగం మరియు రాష్ట్ర వైద్య విద్యా ఉపాధ్యాయుల సంఘం తో అనుసంధానమై మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ ఇరువురి ఆధ్వర్యంలో మూడు రోజులు14వ రాష్ట్ర వ్యాప్త వార్షిక సమావే ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా వైద్య అధ్యాపకులకు నేషనల్ మెడికల్ కమిషన్, వారి సౌజన్యంతో, 2023-24 లో ప్రవేశ పెట్టిన నూతన వైద్య విద్య బోధనా విధానాలు, మరియు వైద్య పరీక్షలకు సంబంధించిన మార్పులు, చేర్పులను గురించి మరియు వైద్య విద్యలో కృత్రిమ మేధస్సు గురించి సమావేశంలో ప్రసిద్ధిగాంచిన వైద్యులు ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. డా : ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం కి అనుసంధానంగా ఉన్న ఎస్ వి. వైద్య కళాశాలలో ఈ సదస్సు 11 సంవత్సరాల క్రితం మొదట జరిగినది. ఇప్పుడు 02 వ సారి జరుగుచున్నది. ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ,ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైద్య విద్యా సంచాలకులు అకాడమిక్ డా. జి.రఘునందన్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంలో పెను మార్పు వస్తున్నందువలన , ఎప్పటికప్పుడు నూతన వైద్య విద్య ను వైద్య అధ్యాపకులు తెలుసుకున్నట్లయితే, పేద రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. వైద్య విద్య బోధన గురించి సదస్సులో నూతన మార్పులను గురించి మరియు పాత పద్ధతుల ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించారు. ఇటువంటి కార్యక్రమాల వలన వైద్య విద్యా బోధనా పద్ధతులలో నూతన మార్పులు వలన కలిగే ప్రయోజనాలు అందరికీ తెలియజేయ గలుగుతున్నమని, పేద రోగులకు మెరుగైన కార్పొరేటు వైద్యం అందించడానికి, ఇలాంటి సమావేశాలు ఎంతో అవసరము అని ఎస్ వి వైద్య కళాశాల అధ్యక్షులు డా"చంద్రశేఖరన్ తెలిపారు. ఈ సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి, ఆంధ్రప్రదేశ్ నుండి సుమారు 400 మంది వైద్య అధ్యాపకులు, పీజీ విద్యార్థులు, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు. దేశ నలుమూలల నుండి ప్రఖ్యాతి గాంచిన డా. పియుష్ గుప్త, డా" విష్ణు భట్, డా" శంకర్ నచికేత్, డా" మహాలక్ష్మి, తదితరులు సుమారు 25 మంది ఉపన్యాసాలు ఇచ్చారు. కార్యక్రమంలో డా"కిరీటి, డా"వెంకటేశ్వర్లు, డా" డి.ఎస్.ఎన్ . మూర్తి, డా"ప్రతిభ స్రవంతి, డా"రామ దేవి, డా" ఉమా దేవి, డా"మాధవీలత, డా" శ్రీకాంత్ రెడ్డి, డా"ఫహీం, డా"భారతి, బోధన సిబ్బంది, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి ఆర్ ఓ. వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి త్వరలో నోటిఫికేషన్

■ త్వరలో ఏపీలో ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీ ■ఈ నెల 16 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించాలన్న హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ ■అక్టోబరు 1 నాటికి అడ్మిషన్లు పూర్తి చేస్తామని వెల్లడి

**విజయవాడ ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**: ఏపీలో వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి వెల్లడించారు. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీ చేస్తామని తెలిపారు. ఈ నెల 16 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అక్టోబరు 1 నాటికి వైద్య కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేస్తామని రాధికా రెడ్డి తెలిపారు. అన్ని వైద్య కళాశాలల్లో ఈడబ్ల్యూఎస్ కోటా అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్రం మొత్తమ్మీద 35 మెడికల్ కాలేజీల్లో 6,210 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అందులో ఎంబీబీఎస్ 'ఏ' కేటగిరీ కింద 3,856 సీట్లు కేటాయించామని వివరించారు. సీట్ల భర్తీ కోసం మూడు విడతల్లో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి తెలిపారు.

## తెలంగాణలో ఇకపై స్వైపింగ్ కార్డులు.. తెల్ల రేషన్ కార్డుకు అర్హత ఇదే..

**హైదరాబాద్: ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్త కార్డులు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. త్వరలోనే దీనికి సంబంధించిన విధివిధానాలను ఖరారు చేయనున్నారు. వివరాల ప్రకారం.. తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల జారీపై నేడు కేబినెట్ సబ్ సమితీ సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. ఇక, తర్వాత జరగబోయే మీటింగ్‌లో దీనికి సంబంధించిన విధివిధానాలను ఖరారు చేయనున్నారు.

: 

# నా దేశం భారతదేశం.. నా జెండా తిరంగా జెండా!!

■ ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెప రెపలాడాలి ■ ఐదువేల జెండాల కోసం ఎన్టిపిసి సిఎస్ఆర్ సహకారం అందించాలి ■ సోమారపు లావణ్య, రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 10 (వార్తాప్రభ ప్రతినిధి)**నా దేశం భారతదేశం.. నా జెండా తిరంగా జెండా అని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెప రెపలాడాలి అని ఆకాంక్షిస్తూ రామగుండం నగర పాలక సంస్థ ప్రజలకు జాతీయ జెండాలను ఉచితంగా అందించడానికి ఎన్టిపిసి సిఎస్ఆర్ సహకారం కోరుతూ హెచ్ఆర్ అధికారిని కలిసి 5000 జెండాలు అందించాలని విజ్ఞప్తి పత్రం అందించారు రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమారపు లావణ్య. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద దేశ గౌరవాన్ని ప్రతిబింబించే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి పత్రంలో కోరినట్లు వివరాలు తెలిపారు నాయకురాలు లావణ్య. విజ్ఞప్తి పత్రం అందజేసిన వారిలో బీజేపీ నాయకులు శివాజీ, రవీందర్, లచ్చన్న, సునీల్, శివ, తదితరులు ఉన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి ఆగస్టు 10 వార్తా ప్రభ ప్రతినిధి**ఆంధ్ర రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డిని శనివారం ఉదయం అమరావతి లోని క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పట్టు వస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆనం రామనారాయణ రెడ్డి రోడ్లు, భవనాలు శాఖ మంత్రివర్యులుగా, పర్యాటక శాఖ మంత్రివర్యులుగా, ఆర్థిక శాఖ మంత్రివర్యులుగా రాష్ట్రానికి విశిష్ట సేవలందించారని, రాష్ట్ర విభజన తరువాత దేవాదాయ శాఖ మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టారని, నెల్లూరు జిల్లాలో క్రియాశీలక రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న మకుటం లేని మహారాజు ఆనం రామనారాయణ రెడ్డి అని దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి కొనియాడారు.

## రాష్ట్రవ్యాప్తంగా పాలిథిన్ కవర్లు నిషేదించాలి



**అమలాపురం ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర వ్యాప్తంగా పాలిథిన్ కవర్ నిషేధించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లావర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణ మూర్తి డిమాండు చేశారు.ప్రస్తుతము ఈ పాలిథిన్ కవర్ల వలన డ్రైన్లు,పంట కాలువలు, పంట బోదులు, చెత్తాచెదరాలతో నిండిపోతున్నాయని, వర్షాకాలం వరదల సమయాలలో ముంపుకు గురవుతున్నాయని,వీటి వలన పర్యావరణం కలుషితమవుతున్నదని, గత ప్రభుత్వంలో పాలిథిన్ కవర్లు నిషేధమని చెప్పారు, ప్రస్తుతము అధికారులు వీటిపై ఆంక్షలు పాలిధి న్ కవర్లను నిషేధించాలని, పర్యావరణాన్ని కాపాడాలని, జల వనరుల కలుషితమవుతున్నాయని,రాష్ట్రవ్యాప్తంగా పాల్తిన్ కవర్లను నిషేధించాలని, వీటి వలన మూగ జీవులు ప్రాణాలు పోతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాలిథిన్ కవర్లను నిషేధాన్ని అమలు చేయాలని, మైక్రోన్లు తక్కువ గల పాలిథిన్ కవర్లను సేదించాలని, రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి వీటిపై చర్యలు తీసుకోవాలని, ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు, జాతీయ నాయకుడు రాయ బండి పాండురంగం వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వీటిపై ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు.

## సంబరాలు జరుపుకున్న తిరువూరు నియోజకవర్గ ప్రజలు

**విస్సన్నపేట ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు జన్మదినోత్సవ సంబరాలను నియోజకవర్గంలో గ్రామ గ్రామాన భారీ ఎత్తున నిర్వహించారు. తిరువూరు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు ఉదయలక్ష్మిల వివాహ దినోత్సవం కూడా ఒకే రోజు కావడంతో పలువురు ఎన్డీఏ పార్టీల నాయకులు ఆర్యవైశ్య ప్రముఖులు వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ టెలిగ్రామ్ తదితర మాధ్యమాలతోను పరోక్షంగా ప్రత్యక్షంగాను అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ తిరువూరు శ్రీ వెంకటేశ్వర స్వామి కోవెలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన చెప్పారు.



# ఉపాధ్యాయుల సంక్షేమమే యుటిఎఫ్ లక్ష్యం

## ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు



**నందవరం: ఆగస్టు 10బీ వార్త ప్రభ**ఉపాధ్యాయులు సమస్యలపై నిరంతరము పోరాటం చేస్తూ వారి సమస్యల సాధనకు ముందుండి పోరాటాలు చేస్తూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే యుటిఎఫ్ లక్ష్యమని యుటిఎఫ్ నాయకులు దావీదు ,ఎల్లప్ప దేవపాల్ లు తెలిపారు. శనివారం నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామ సర్కిల్ నందు యూటీఎఫ్ నాయకులు యుటిఎఫ్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ పతాకాన్ని ఆవిష్కరణ గావించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1974 ఆగస్టు10న ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిన సంఘం నేటికి 50సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా స్వర్ణోత్సవ పతాకాన్ని ముగతి సర్కిల్ నందు సీనియర్ నాయకులు దేవసహాయం, అబ్దుల్ రహేమాన్, ఆంజనేయులు ఆవిష్కరించారు.మండల అధ్యక్ష %ు% ప్రధానకార్యదర్శులు వెంకట్రాముడు, నీలి నాగరాజు ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షుడు యస్.దావీదు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప,జిల్లా కార్యదర్శి దేవపాల్ మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం ప్రాంతీయవాదం,క్యాడర్ల వారిగా,మేనేజ్మెంట్ ల వారిగా విడిపోయిన ఉపాధ్యాయులను ఏకతాటిపైకి తీసుకరావడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్త సంఘంగా యుటిఎఫ్ ఏర్పాటుకు దారి తీసిందన్నారు .ఆనాటి నుండి ఈరోజు వరకు ఉపాధ్యాయ సమస్యల పైన,విద్యారంగ సమస్యలపైన నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఎన్నో విజయాలు యుటిఎఫ్ సాధించిందన్నారు. ముఖ్యంగా అప్రెంటీస్ వ్యవస్థ రద్దు,బదిలీలో కౌన్సిలింగ్ విధానం,ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు,ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంటు స్కీం,నోషనల్ ఇంక్రిమెంట్లు సాధనలో యుటిఎఫ్ కృషి అమోఘం అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, జీవో 117ను రద్దు , సిపిఎస్, జిపిఎస్ రద్దుకై పోరాటాలు నిర్వహించి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మల్లారి నాగరాజు, శ్రీనివాసులు నరసింహులు,వీరభద్రయ్య, ఉసేనీ,నాగరాజు, పరమేష్ ,దుబ్బన్న,భాగ్యరాజు,గుమ్మల బాబు కె.రాజు,ఇస్సాక్.యం.రాజు,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విచ్చలవిడిగా బాలల హక్కుల ఉల్లంఘనలు..

■ ప్రభుత్వ సెలవు దినాల్లో యధేచ్చగా విద్యా సంస్థల నిర్వహణ.. ■ గాఢ నిద్రమత్తులో జిల్లా విద్యా శాఖ అధికారులు.. ■ విద్యార్థుల సమస్యలపై కనీసం ఫోన్ లకు కూడా స్పందన కానీ ఎన్టీఆర్ ఇంటర్ బోర్డు (ఆర్.ఐ.ఒ.)అధికారి.. ■ గాడి తప్పిన విద్యా వ్యవస్థను, విచ్చలి విడి నిర్వహణను దారిలో పెట్టేలా జిల్లా విద్యా శాఖ అధికారులు చర్యలు చేపట్టాలి..

■ ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్ డిమాండ్.




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ సెలవు దినం ఐన రెండవ శనివారం (సెకండ్ సాటర్డే) నాడు నగరంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు విద్యాశాఖ నియమనిబంధనలను ఉల్లంఘించి యదేచ్ఛగా పాఠశాలల్లో కళాశాలల్లో ప్రత్యేక తరగతులను పరీక్షలను నిర్వహించడం జరిగిందని అలా తరగతులను పరీక్షలను నిర్వహించే చైతన్య, నారాయణ, ఎన్.ఆర్.ఐ. జూనియర్ కళాశాలలను మరియు చైతన్య, నారాయణ, శ్రీరామ్, శుభోదయ, సెంటన్స్, విజ్ఞాన్ విహార్, శ్రీసాయి టాలెంట్ స్కూల్లను అడ్డుకొని విద్యార్థులను విద్యా సంస్థల నుండి ఇళ్లకు పంపించేయడం జరిగిందని రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్ తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వ సెలవు దినాలలో ట్యూషన్ల పేరుతో కోచింగ్ ల పేరుతో పరీక్షల పేరుతో విద్యార్థులకు మానసికంగానూ శారీరకంగానూ విశ్రాంతి లేకుండా ఒత్తిడి చదువులను చదివిస్తున్న విద్యాసంస్థలపై వాటి నిర్వాహక యాజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, విద్యాశాఖ అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యు ఐ.) ఆంధ్రప్రదేశ్ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ఏమైనా చట్టాలు చేసేటప్పుడు వాటి పటిష్టతకు దెబ్బ తినకుండా చూడాలి..

## -తెదేపా మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లాహ్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏదైనా చట్టాలు చేసేటప్పుడు వాటి పటిష్టతకు భంగం కలుగకుండా చూడాల్సిన బాధ్యత కొత్త చట్టం అమలు చేస్తున్న ప్రభుత్వమే బాధ్యత వహించాలని రాష్ట్ర మైనార్టీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లాహ్ అన్నారు.కానీ వాక్ బోర్డు నిర్వీర్యం చేసే విధంగా ప్రయత్నం జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. వక్ఫ్ బోర్డు చట్టం సవరణ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని ఈ సవరణ బిల్లుఏ విధంగా వున్నది అని మైనార్టీ సెల్ సీఎం ని కలిసి వివరించామన్నారు.దానితో చంద్రబాబు ఆదేశాలతో ఎంపీలకు సూచనలు ఇచ్చారని ఫతావుల్లాహ్ శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.వక్ఫ్ బోర్డు దేశంలో వున్నా అతి పెద్ద సంస్థల్లో ఒకటనిఈ భూములు ఏమైనా వివాదాలు వస్తే కమిటీకి నివేదిక ఇస్తారు. కానీ కమిటీలను తొలగించి కలెక్టర్ లకు ఆదేశాలు ఇవ్వటం జరిగింది.ఇది సరైన నిర్ణయం కాదన్నారు. మాకు కమిటీ లే కొనసాగాలని కోరుతున్నామన్నారు.వాక్ అంటే దానం... ముస్లిం పేదల కోసం, మహిళల కోసం ముస్లిం అభివృద్ధి కోసం అప్పటి పెద్దలు ఏర్పాటు చేశారు. వాక్ ఆస్తులు వివదాలు వస్తే వాక్ ట్రిబ్యునల్ లో విచారించే వారు. ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ఫైనల్ అది కూడా తీసేశారు ఆస్తి కబ్జా చేసిన ట్రిబ్యునల్ తీర్పు తరువాత 6నెలల్లో స్వాధీనం చేసుకొనే వీలును కూడా తీసేసారు. వాక్ బోర్డ్ చట్టాన్ని మళ్ళీ పార్లమెంట్ కి పంపించాలి అని టీడీపీ కోరుతుంది. వక్ఫ్ బోర్డ్ బిల్ ని టీడీపీ స్వాగతిస్తున్నాము..కానీ బిల్ పై ముస్లిం పెద్దలతో చర్చించాలని డిమాండ్ చేశారు.చర్చలు జరిపిన తరువాతే బిల్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలి. వైసీపీ వాళ్ళు వ్యతిరేకం వ్యక్తం చేస్తున్నాం అన్నారు... బిల్ పై టీడీపీ సవరణలను స్వాగతిస్తున్నామన్నారు.ఎక్కడైతే ముస్లింలకు నష్టం జరుగుతుందో అక్కడ మేము పోరాటం చేస్తున్నామని ఫతావుల్లాహ్ హెచ్చరించారు.వైసీపీ వాళ్ళు మీకు పార్లమెంట్ లో బలం వున్నప్పుడు ఎన్ ఆర్ సి ని ఎందుకు వ్యతిరేకం వ్యక్తం చేయలేదని ప్రశ్నించారు.ఎన్డీయే అలయన్స్ లో వున్నా కూడా వాక్ బోర్డ్ బిల్ పై చర్చ జరగాలి అని కోరుతున్నామన్నారు.ముస్లిం మాట పెద్దలతో చర్చ జరిగిన తరువాత మాత్రమే బిల్ పాస్ అవుతుందని ఫతావుల్లాహ్ ఖచ్చితంగా ప్రకటించారు.

# వైభవంగా ఈనాడు 50 వసంతాలు వేడుకలు

**కాకినాడ, ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో శనివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఈనాడు 50 వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.హరీష్ చారిటబుల్ ట్రస్టు,సాన సతీష్ బాబు ట్రస్టు చైర్మన్ తలాటం హరీష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.కాకినాడ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివ రామ కృష్ణ, సీనియర్ జర్నలిస్టులు శోభన్ బాబు,రాయవరపు ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథి మాట్లాడుతూ ఈనాడు అంటే తమకు ఎంతో ఇష్టమని ఈనాడులో వచ్చే ప్రతి వార్తను శ్రద్ధగా చదువుతామన్నారు. క్రీడాకారుడిగా ఉన్న సమయంలో ఈనాడులో వచ్చే వార్తలకు తాను ప్రాధాన్యం ఇచ్చే వాడినన్నారు. అనేక మంది క్రీడాకారులను వారి ప్రతిభను ప్రపంచానికి తెలియజేసిన ఘనత ఈనాడుకు దక్కుతుందన్నారు.కాకినాడ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా శివరామకృష్ణ మాట్లాడుతూ ఈనాడు అంటే విలువలతో కూడిన జర్నలిజానికి చిహ్నమని పేర్కొన్నారు.అటువంటి సంస్థలో తాను పనిచేయడం తనకు గర్వకారణం అని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ఈనాడు పత్రికా రంగంలోనే ఒక సంచలనమని అన్నారు. 50 సంవత్సరాల పాటు నిర్విరామంగా ప్రజల పక్షాన ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ పత్రిక నడపడం సామాన్య విషయం కాదని అది రామోజీరావు వలన మాత్రమే సాధ్యమైంది అన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు రాజేష్ ,బాల,రఘురాం, యాళ్ళసుబ్బారావు, సుకుమార్,శ్రీనివాసు,రాంజీ,సుబ్బారావు, విజయ్,నందిని, ప్రసాద్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# మేరు సంఘం అత్యవసర సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం జిల్లా మేరు సంఘం కమిటీ శుక్రవారం పాల్వంచ మాడిశెట్టి రాజ మనోహర్ నివాసములో మేరు సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ల రవి మేరు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అడపా నవీన్ కుమార్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడుగా పోటీ చేస్తున్న కీర్తి రాజగోపాల్ కి జిల్లా నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సమావేశానికి పలు మండలాల పట్టణాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు పెద్దలుఏకగ్రీవంగా తీర్మానం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా కీర్తి రాజగోపాల్ ని అధ్యక్షుడిగా వారి ప్యానెల్ సభ్యులను ఎన్నుకునే వరకు విశ్రమించేది లేదని ఈ రాష్ట్ర మేరు సంగం అధ్యక్షులుగా పోటీ చేయడానికి వారికి పూర్తి అర్హతలు ఉన్నాయని ఇలాంటి నాయకుడితో మేరు . కులస్తులకు న్యాయం జరుగుతుందని సభ్యులు అందరూ ఏక అభిప్రాయం వారు వ్యక్తం చేశారు. అందరి పూర్తి సహాయ సహకారాలు అందించుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. జిల్లాలో ఉన్న మేరు సంఘం బలోపేతానికై ప్రతి ఒక్కరు ప్రతి మేరు కులస్తులు బంధువులు సలహాలు సూచనలు ఇవ్వాలని వారి సూచనలు సలహాలు తప్పక తీసుకుని ముందుకు వెళ్దామని అధ్యక్షుల వారు హామీ ఇచ్చారని తెలిపారు.

## శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో కంచి కామకోటి పీఠం ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాంచీపురం శ్రీ కంచి కామకోటి పీఠం ప్రధాన అర్చకులు నటరాజన్ శాస్త్రి శ్రావణ శుక్రవారం సందర్భంగా శుక్రవారం రాత్రి అమ్మ వారి ఆజ్ఞానుసారం శ్రీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో స్వయంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠం నీ సందర్శించి శ్రీ సూక్తం తో శ్రీ చక్ర అర్చన చేసి శ్రీ దేవీ కరుమారి అమ్మ వారు చాలా శక్తి వంతం గా భక్తుల పాలిట కొంగు బంగారం గా ఇక్కడ పీఠం లో ఉంది అని అలాగేఈ పీఠం ఈ మన పీఠ భక్తులని శ్రీ దశ మహా విద్య దేవతలు సంరక్షిస్తున్నారని చెప్పారు. అలానే కామాక్షి పీఠం తరుపు నా ఈ పీఠం లో 10రోజుల పాటు శ్రీ దశ మహా విద్య యాగాలు త్వరలో నిర్వహిస్తామని శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శ్రీ కరుణ దాసు( స్వామి) తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంచి పీఠం ప్రధాన అర్చకులు నటరాజన్ శాస్త్రి తో పాటుగా శ్రీ కరుమారి అమ్మన్ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు (స్వామి), జ్ఞానేశ్వర్ రెడ్డి, పీఠం అర్చకులు దీక్షితులు, ప్రముఖ న్యాయవాది కోరగంజి హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పెన్షన్ దారులకు ఘన సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం లోని బి, డి, సి, ఆర్, రైల్వే సెక్టార్లో 35 సంవత్సరాలు రైల్వేలో విధులను నిర్వహించి వారి శక్తి సామర్థ్యాలను ప్రభుత్వ ప్రయోజనాలకు వినియోగించి మంచి ఆరోగ్యంతో ఉండి నేటికీ పెన్షన్ తీసుకుంటున్న 75 సంవత్సరాలు పైబడిన వారికి శుక్రవారం నాడు కొత్తగూడెంలోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సన్మానం ఏర్పాటు చేశారు. 1995 సంవత్సరంలో ఏర్పాటైన ఈ సంఘం ద్వారా సంఘంలోని సభ్యులకు ప్రభుత్వం ద్వారా రావలసిన రాయితీలను అందించడంలో సంఘ పెద్దలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటివరకు ఈ సంఘంలో 400 పైచిలుకు సభ్యులు కలరు ఈ కార్యక్రమంలో భాగంగా రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు సీనియర్ పెన్షన్ దారులు రావిపాటి సత్యనారాయణకు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం 75 సంవత్సరాలు పైబడిన పెన్షన్ దారులు పి విమల సారయ్య లక్ష్మమ్మ కాసింబి కాజా మొహినిద్దీన్ ఎండి అఫ్జల్ కొమరమ్మ ఆగస్టిన్ జానీ మియా ఏవి రాగం అమ్మ నరసయ్య శాంతమ్మ వీరభద్రయ్య వైకుంఠ రావు వాల్తి పాండురంగం జయరాలకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు రైల్వే యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ అరికట్టడానికి ఆబ్కారీ అధికారుల సోదాలు

**యాదాద్రి:ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**భువనగిరి ఎక్సైజ్ అధికారుల బృందం శనివారం భువనగిరి మండలంలోని వివిధ తండాలలో విస్తృత తనిఖీలు,సోదాలు నిర్వహించారు.మండలంలోని ఆకుతోటబాయి తండా పచ్చర్లబోడు తండా గ్రామాలలో విస్తృత సోదాలు నిర్వహించి అక్రమంగా నాటు సారాయిని తయారు చేయడం,నిల్వవుంచడం విక్రయించడం నేరం అని తెలిపారు.అలాంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నాటు సారాయి తాగడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించి వారికి అవగాహన కల్పించారు.ఈ సోదాలలో ప్రోహిబిషన్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.నరేందర్ తో పాటు ఎక్సైజ్ ఎస్సై కె గణ సిబ్బంది పాల్గొన్నారు.




:

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల పుట్టినరోజు వేడుకలు



**వలిగొండ: ఆగస్టు 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు వలిగొండ పట్టణం కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అనంతరం కేక్ కట్ చేసి స్థానికులకు పంచిపెట్టారు.అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కోపరేట్ బ్యాంక్ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, మాజీ మత్స్యగిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అప్రోజ్,పడమటి మమత,కొండూరు వెంకన్న,కొమురెల్లి సంజీవరెడ్డి,మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు పల్సం రాజ్,ఐటీపాముల ప్రభాకర్, పబ్బు స్వామి,పోలెపాక సత్యనారాయణ,బిక్షపతి, పల్లెర్ల రామచంద్రం,మన్యం ప్రకాష్ రెడ్డి,బల్గురి నరేష్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## హిందూ హైస్కూలు కమిటీ ఏ ఓ డాక్టర్ వి నారాయణరావు పిలుపు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎన్‌కేవీవీవీ హిందూహైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు.



కేబీఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల ఆధ్వర్యంలో 'యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాం' ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైన యువత వారి కుటుంబానికే కాకుండా సమాజానికి సైతం ప్రమాదకరమన్నారు. దేశంలో అత్యధికంగా ఉన్న యువత మత్తుకు చేరువైతే దేశాభ్యున్నతి సైతం కుంటుపడుతుందన్నారు. ఆ క్రమంలో దేశ వ్యాపితంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం భారతదేశ వ్యాపితంగా క్యాంపెయిన్‌ను నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా అన్ని విద్యాసంస్థల్లో యువతతో ఈ విధమైన ప్రతిజ్ఞను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు ఈ విధమైన అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మత్తుకు దూరంగా ఉండటమే కాకుండా చుట్టూ ఉన్న సమాజాన్ని సైతం జాగృతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, ఎన్‌ఎస్‌ఎస్ పీవోలు డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు, కల్మాబేగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చిరంజీవిని కలిసిన ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ రూరల్,ఆగస్టు 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ కేంద్ర మంత్రి,పద్మ విభూషణ్ కొణిదెల చిరంజీవిని హైదరాబాద్ లోని వారి నివాసం నందు మర్యాద పూర్వకంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ, తనయుడు సందీప్ కలిశారు.

# సత్యాగ్రహం ధర్నాలో రాష్ట్ర బై బి. సి. అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్

**హైదరాబాద్,ఆగస్టు 10: (వార్తా ప్రభ)** ఉద్యమకారుడు, బిసి ప్రముఖ నాయకుడు రాజారాం యాదవ్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర బై బీసీ అధ్యక్షులుబేరి రామచందర్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆర్కే సాయన్న, వనపర్తి జిల్లా గొర్రెల మేకల సంఘం జిల్లా అధ్యక్షుడు మధు యాదవ్ లు ఇందిరా పార్క్ వద్ద సత్యాగ్రహము లో పాల్గొన్నారు. ముఖ్యంగా గత 40 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న బీసీ పోరాటయోధుడు ఆర్ కృష్ణన్న, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్ మరియు 33 జిల్లాల బిసి ప్రముఖ నాయకులు అధ్యక్ష కార్యదర్శులు అభిమానులు కార్యకర్తలు పెద్దలు ఇందిరాపార్కు వద్ద జరిగిన సత్యాగ్రహంలో పాల్గొన్నారు. జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ న్యాయపరమైన విశ్లేషణ చేస్తూ 54 శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్ తప్పక కల్పించాల్సిందే అని, న్యాయపరమైన చిక్కులను తొలగించడానికి మార్గాలు సూచించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల వాగ్దానాల్లో బీసీ కుల గణన చేసి 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఎన్నికల వాగ్దానం ప్రకారం బీసీల కులాల కులగణన జనాభా ప్రాతిపదికన గణన చేసి జరగబోవు లోకల్ బాడీ ఎలక్షన్లలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రాజారామ్ యాదవ్ తమ ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయాలను ఏకరుపెట్టి రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. లోకల్ బాడీ జరగబోవు ఎన్నికల్లో బీసీలు అత్యధికులు పాల్గొని పోటీ చేయాలని కోరడం జరిగింది. ఏ ఎన్నికలైనా బీసీలు పాల్గొని పోటీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులు, పెద్దలు మాట్లాడడం జరిగింది. బీసీల రాజ్యాధికారం ఏకైక మార్గం పోరాటమే అని చెప్పడం జరిగింది. భేరి రామచంద్ర యాదవ్ తమ సందేశంలో అడుక్కుంటే అధికారం రాదు పోరాటమే ఏకైక లక్ష్యమాన్నారు. అధికార సాధనే మనం ముందున్న మార్గం. విప్లవ పంతాలు, బీసీలు ఉద్యమం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఐకమత్యమే బలంగా మన ధైర్యమే పోరాట శక్తిగా ముందుకెళ్తే సాధించనిదేమీ ఉండదు పోరాటం చేస్తే పోయేది ఏమీ లేదు మనకు అవి అధికారం లభిస్తుంది. అధికారం లేనిదే మనం ఏమి చేయలేము. బీసీలకు న్యాయం జరగాలంటే చట్టసభలను లోకల్ బాడీ ఎలక్షన్లోనూ మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని స్థానాల్లో రిజర్వేషన్ కల్పించాలని కోరడం జరిగింది ఇప్పుడు వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలందరూ పాల్గొని పోటీ చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఇందిరా పార్క్ ధర్నా సత్యాగ్రహంలో నక్క శ్రీనివాస్ యాదవ్ బీసీ నాయకులకు సన్మానం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల మాజీ చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్, మెదక్ జిల్లా బీసీ నాయకులు దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, రమేష్ యాదవ్, సర్వేష్ యాదవ్,33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, అభిమానులు మరియు కార్యకర్తలు పెద్దలు పాల్గొని సత్యాగ్రహం కార్యక్రమం విజయవంతంగా ముగించడం జరిగింది.



# వార్త ప్రభ కథనానికి స్పందన



**జగ్గయ్యపేట ఆగస్టు 10(వార్తప్రభ)** పట్టణ పరిధిలోని డిపో సెంటర్ లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు వెళ్లే మెయిన్ రోడ్ లో పది రోజుల పైన నుండి వీధిలైట్లు వెలగకపోయినా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడంలేదని పాదాచారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆగస్టు 8వ తేదీన వార్తా ప్రభ దినపత్రికలో ప్రచురితమైన వెలగని వీధిలైట్లు సమస్యపై మున్సిపల్ అధికారులు స్పందించారు . మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు ఆదేశాలతో వీధిలైట్లు అన్ని వెలిగేలా చర్యలు తీసుకున్నారు. సమస్యను పరిష్కరించినందుకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిత్యం దేవాలయాల సందర్శనతో సకల శుభాలు -ఆధ్యాత్మికవేత్త తట్టా రామానుజం



**జగ్గయ్యపేట ఆగస్టు 10 (వార్తప్రభ)** నిత్యం దేవాలయాలలోని స్వామి అమ్మవాలను దర్శించుకోవడం ద్వారా సకల శుభాలు చేకూరుతాయని ఆధ్యాత్మికవేత్త తట్ట వెంకట శేష రంగ రామానుజం అన్నారు. పట్టణములోని అద్దాల బజారులో మహాలక్ష్మి అమ్మవారి మాడవీధులలో కొలువై ఉన్న శ్రీ వెండి మహాలక్ష్మి ఆలయంలో జరిగిన విశేష పూజల అనంతరం తట్ట రామానుజం భక్తులకు అనుగ్రహ సంభాషణ చేస్తూ భక్తులు నిత్యం దైవ నామస్మరణ దగ్గరలో ఉన్న ఆలయాలకు వెళ్లి స్వామి అమ్మ వాళ్లను దర్శించుకోవడం ద్వారా మేలు జరుగుతుందన్నారు.సనాతన సాంప్రదాయాలను పాటిస్తూ, సామూహికంగా జరిగే విశేష పూజలలో పాల్గొనడం ద్వారా భగవత్ అనుగ్రహం ద్వారా సుఖశాంతులు లభిస్తాయని అన్నారు.ఆధ్యాత్మిక పట్టణముగా 108 ఆలయాలతో కొలువై ఉన్న జగ్గయ్యపేట పట్టణంలో ఆధ్యాత్మిక గురువు తట్టా లక్ష్మీనరసింహాచార్యులు (టి ఎల్ ఎన్ ఆచార్యులు) వైష్ణవ ఆలయాలలో భగవద్ రామానుజ గోష్టి ఏర్పాటు చేసి సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం, విష్ణు సహస్రనామ పారాయణం, ఆండాళ్ తిరు పాసురాలు, నమ్మాల్వార్ దివ్య ప్రభంజన పారాయణ కార్యక్రమాలు భక్తులు పారాయణ చేసే విధంగా అనేక సామూహిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వారు చూపిన ఆధ్యాత్మిక , సనాతన సాంప్రదాయ, ధర్మ మార్గాలను అనుసరిస్తూ పలు దేవాలయాలలో సామూహికంగా భజన నామ సంకీర్తన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. పవిత్రమైన శ్రావణమాసం సందర్భంగా అమ్మవారికి పుష్పాలు సమర్పించి భక్తితో నమస్కరించిన అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వెండి మహాలక్ష్మి అమ్మవారి మహిళా భక్త బృందం, అమ్మవారి ఆలయ ప్రవేట్ కమిటీ ప్రతినిధులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంలో జాబ్ మేళా కి అనూహ్య స్పందన

- ఏడువేల మంది తమ భవిష్యత్ అదృష్ట వేటలో భాగంగా ఇంటర్వ్యూల్లో పాల్గొన్న వైనం
- యువతకు ఉపాధి కల్పనే ఎన్డీయే కూటమి లక్ష్యం.
- తొలి విడతగా 1680 మందికి ఉద్యోగాల కల్పన
- విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు. సుజనా ఫౌండేషన్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, సంయుక్త ఆధ్వర్యంలో శనివారం భవానిపురంలోని ఎన్డీయే కార్యాలయంలో మెగా జాబ్ మేళా నిర్వహించి యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో సుజనా మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. గత వైసిపి పాలనలో ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత భవిష్యత్తు అంధకారంగా మారిందన్నారు. పరిశ్రమలు లేక ఉపాధి అవకాశాలు రాక నిరుద్యోగం భారీగా పెరిగింది అన్నారు. జాబ్ మేళాకు ఏడు వేల పైచిలుకు నిరుద్యోగులు హాజరయ్యారని, 1680 మంది మొదటి విడతగా ఉద్యోగాలు పొందారని మరో 2400 మందిని మరికొద్ది రోజుల్లో నిర్వహించే రెండవ జాబితాలో నిర్వాహకులు ఎంపిక చేస్తారని తెలిపారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగాలకు సంబంధించిన ఉత్తర్వు కాపీలను అందజేశారు. (మోదీ కౌశల్ వికాస్ యోజన) ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి జీవనోపాధిని మెరుగుపరుస్తామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్డీయే కూటమి సహకారంతో విజయవాడ పార్లమెంటు పరిధిలో అనేక కంపెనీలను తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కలుపుకునే ధ్యేయంగా కృషి చేస్తామన్నారు.సుజనా ఫౌండేషన్ ద్వారా అనేక వేల మందికి ఉపాధి అవకాశాలను కల్పించామని రాబోయే రోజుల్లో ఈ సంఖ్యను రెట్టింపు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ చింతపల్లి అజయ్, మోహన్ వంశీ, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పైలా నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎం ఎస్ బేగ్, జనసేన నాయకులు బాడిత శంకర్, యేదుపాటి రామయ్య, రౌతు రమ్య ప్రియ, తిరుపతి అనూష, బొమ్ము గోవింద లక్ష్మి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టిక్కర్ పేరుతో లిక్కర్ దందా

- మంజునాథ వైన్ షాపుల నుండి బెల్ట్ షాపులకు తరలుతున్న మద్యం
- ప్రతి మద్యం బాటిల్ పై అదన 20 నుండి 80 రుపాయలు వసూలు
- సిండికేట్ సింబల్స్ తో అమ్మకాలు
- చోద్యం చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు



**దంతాలపల్లి ఆగస్టు 10 (వార్తా ప్రభ)**దంతాలపల్లి మండల కేంద్రంలో ఉన్నమంజునాథ వైన్స్ షాపు నుండి బెల్టు షాపులకు మధ్య అమ్మకం చేస్తూ వైన్స్ షాప్ యజమానులు లక్షలు కూడా పెట్టుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఉండడమే దీనికి కారణమని స్థానికులు చర్చించుకుంటున్నారు. వైన్స్ షాప్ లో పేరుతో బెల్ట్ షాపులకు మధ్య అమ్మకం చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు అని ఆరోపణలు లేకపోలేదు, పలుమార్లు అధికారులకు ఈ విషయంపై సమాచారం ఇచ్చినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చర్చనీ అంశంగా మారింది. వైన్ షాపులు సీక్రెట్ సిండికేట్ దందాకు తెరలేపి వైన్ షాప్ ల ద్వారా అధికారులకు నెలసరి వాటాలు అందుతున్నాయని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ దందాల మూలంగా మందుబాబుల కుటుంబాలు రోడ్డున పడి లబోదిబోమంటున్నాయని విశ్వసనీయ సమాచారం. వైన్ షాపుల నుండి బెల్ట్ షాపులకు తరలించే మద్యంపై సిండికేట్ స్టిక్కర్ పేరుతో బాటిల్ పై ఉన్న ధరకు అదనంగా 20 నుండి 80 రూపాయలు వసూలు చేయడమే కాకుండా కెఎఫ్ స్ట్రాంగ్ బీర్ కి ప్రభుత్వం నిర్ణయించిన 160 రూపాయలు నిర్ణయిస్తే వైన్స్ షాప్ లు మాత్రం బెల్టు షాపుల నిర్వాహకులకు 180 రూపాయలు అమ్మకాలు జరపగా బెల్ట్ షాపు యజమానులు అదనంగా 40 రూపాయలు పెంచి 220 రూపాయలకు అమ్మకాలు జరుపుతున్నారని సమాచారం. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం మౌనం వహించడం అస్పష్టదంగా మారింది.దంతాలపల్లి మండల పరిధిలో ఉన్న బెల్ట్ షాపు యజమానులు వేరే ప్రాంతం నుంచి మద్యం తీసుకువస్తే అంతే సంగతి! ఆ షాపులపై వైన్ షాపు యజమానుల సమాచారం అందించిన వెంటనే బెల్ట్ షాపులపై దాడి చేసి మద్యం సీసాలను పట్టుకపోవడం పరిపాటీగా మారింది.బెల్ట్ షాపులపై దాడి చేసి పట్టుకున్న మద్యం సీసాలను ఆరు నెలల తర్వాత లెక్క ప్రకారం పై అధికారుల అదేశాల మేరకు ధ్వంసం చేయాలి.కాని ఎక్సైజ్ శాఖ దాడి లో పట్టుబడిన మద్యం ను లెక్కల ప్రకారం ధ్వంసం చేయకుండా తక్కువ మద్యాన్ని ధ్వంసం చేసి లెక్కల్లో మాత్రం సరిగ్గా చూపుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఎక్సైజ్ అధికారులు వైన్ షాప్ యజమానులు కుమ్మక్కై పని చేస్తున్నారని స్థానిక మండల ప్రజలు చెప్పుకొస్తున్నారు. ఈ అంశంపై జిల్లా ఎక్సైజ్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లిన మున్సిపల్ సిబ్బంది

**విజయవాడ,ఆగస్టు 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండ ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు 30వ డివిజన్ లో, వర్షాల కారణంగా, బుడమేరు మధ్యకట్ట ప్రాంతంలో,బుడమేరు ప్రక్కన ఉన్నటివంటి ఇళ్లలో,వరదనీరు, తగ్గిన చోట ఎటువంటి అంటు వ్యాదులు ప్రబలకుండా, సానిటేషన్ సిబ్బందితో బ్లీచింగ్ చల్లించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ, టి ఎన్ టి యు సి, అధ్యక్షులు, గరిమెళ్ల చిన్నా, ఒమ్మి సంతోష్, వేపాడ వెంకట రమణ పాల్గొన్నారు..

# సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ నిర్వహణ పై అవగాహన

**జి.కొండూరు ఆగస్టు 10 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రిఫ్రెషర్ శిక్షణ తరగతుల్లో





భాగంగా 2వ రోజు శనివారం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ నిర్వహణ పై అవగాహన సదస్సు జరిగింది. ఎస్ డబ్ల్యూ పి సి వినియోగం గురించి రిసోర్స్ పర్సన్స్ సర్పంచ్ లకు, గ్రేడ్ -1, గ్రేడ్ 5 కార్యదర్శులకు వివరించారు. అనంతరం ఫీల్డ్ విజిట్ లో భాగంగా జి.కొండూరు గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ ను, నాడెపు తొట్టెలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, ఎంపిడివో ఏ.శ్రీనివాసరావు,మండల ఈవొపిఆర్ అండ్ ఆర్ డి భారతి,వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట లో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తాం- ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య




**జగ్గయ్యపేట ఆగస్టు 10 (వార్తప్రభ)**ఆగస్టు 15వ తేదీన పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊ తెలిపారు.శనివారం నాడు జగ్గయ్యపేట పట్టణం విజయవాడ రోడ్ లోని కమల సెంటర్ వద్ద గతంలో నిర్వహించిన పాత అన్న క్యాంటీన్ భవనాన్ని స్థానిక కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊ,మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి హయాంలో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను ఆపేసిన అసమర్థ చేతకాని ప్రభుత్వమని విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన 24 గంటల్లోనే చరిత్రలో నిలిచిపోయేలా 5 ఫైళ్లపై సంతకాలు చేశారని,అందులో అన్నా క్యాంటీన్ పునఃప్రారంభం 5 ఫైల్‌పై సంతకం చేయటం హర్షణీయమన్నారు.అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ఆగస్టు 15వ తేదీన ప్రారంభించి పేదలకు అన్నదానం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నగరికంటి వెంకట్,కార్ల జోజి,మరియు కటికల అనిల్,కొర్రకూటి సైదులు,కావేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రకాలవ సమస్యను పరిష్కరించండి

## హృదయ స్పందన సేవా సంస్థ మాణిక్యరావు వినతి

**జగ్గయ్యపేటలో ఆగస్టు 10 (వార్తప్రభ)**ఎర్రకాలవ సమస్య పరిష్కరించాలని హృదయ స్పందన సేవా సంస్థ అధ్యక్షుడు వేల్పుల మాణిక్యరావు కోరుతున్నారు. వర్షాకాలం కావటంతో తోడు పిచ్చి చెట్లు పెరిగి, దోమలు ఉధృతమై, మురుగునీరు వెళ్ళక దుర్గంధంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో విష జ్వరాలు మాయని మున్సిపల్ అధికారులు తక్షణం స్పందించగలరు ఆయన కోరారు.



# భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం



**జగ్గయ్యపేట ఆగస్టు 10 (వార్తప్రభ)** పట్టణంలోని మాజీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు నివాన ఆవరణలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం సుదర్శన ఆల్వార్ తిరునక్షత్రం సందర్భంగా సామూహికంగా సుదర్శన అష్టకం పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, 21 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని భగవద్ రామానుజ గోష్టి ఆధ్వర్యంలో భక్తులు నిర్వహించారు.జిల్లా మాజి కేడీసీసీ బ్యాంకు చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావు సుధా రాణి దంపతులు కుటుంబ సభ్యులు స్వామివారి విశేష పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# పట్టపగలు దొంగతనం!!!

## బంగారం, వెండి,నగదు చోరీ!!!



**మచిలీపట్నం ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం వరుస దొంగతనాలకు పాల్పడిన దుండగులు. తాళం వేసి ఉన్న ఇళ్లను ను రెక్కీ నిర్వహించి రెండు ఇళ్లలో వరుస చోరీలు పాల్పడిన వైనం. సేకరించిన సమాచారం మేరకు ఇటీవల ఇంటి యజమాని మరణించడంతో ఇంటికి తాళం వేసి వేరే ప్రాంతంలో నివాసం ఉంటున్నారు కుటుంబ సభ్యులు. ఇదే అదును చూసి పరాసు పేట కెవిఆర్ పార్క్ వద్ద రెండు ఇళ్లల్లో వరుసగా దొంగతనంకు పాల్పడ్డారు గుర్తు తెలియని దుండగులు. ఇంటిలో ఉన్న బీరువా పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారం, వెండి ,కొంత నగదు, చోరీ చేసినట్లు ఇంటి యజమానులు తెలిపారు. సొమ్ము మొత్తం దాదాపు 3 లక్షలు విలువ ఉంటుందని అన్నారు. చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేసారు.వెంటనే స్పందించిన పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రమాదకర స్థితిలో ఉన్న రోగికి మెరుగైన శస్త్ర చికిత్స.



**కాకినాడ ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)** వయసు పైబడి రుగ్మతలతో అత్యంత ప్రమాదకరమైన స్థితిలో ఉన్న రోగికి కాకినాడ జిజిహెచ్ లో శస్త్రచికిత్స నిర్వహించడం జరిగిందని సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి పేర్కొన్నారు. 83సంవత్సరాల ఎస్.సత్యం అనే రోగికి కుడి కాలు తొంటి విరిగి 10 రోజులు అవుతున్నా బయట హాస్పిటల్ లో ఎక్కడ చేర్చుకోలేక పోయినప్పుటికి జిజిహెచ్ ఆర్థోపెడిక్ విభాగాదిపతి డా. పాండు రంగ విఠల్ చేర్చుకొని పేషెంట్ గుండెలో సమస్య, కిడ్నీ ప్రాబ్లమ్స్ ఉన్నప్పటికి పేషెంట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా చేసి శనివారం శస్త్రచికిత్స నిర్వహించారని ఆమె అన్నారు.ఆర్థోపెడిక్,అనస్థీషియా,నర్సింగ్ స్టాఫ్ సహకారాన్ని అందించారని ప్రత్యేకంగా అభినందించారు.

# స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల శుద్ధి కార్యక్రమంలో వీరు యాదవ్.



**కూకట్ పల్లి, ఆగస్టు10 (వార్తాప్రభ):**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలో శనివారం డివిజన్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, బిన్.వీరూ యాదవ్,కృష్ణం రాజు,వెంకట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల శుద్ధి కార్యక్రమం చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు డాక్టర్ నరేష్, జిల్లా నాయకులు డివిజన్ నాయకులు వివిధ రకాల మోర్చా నాయకులు, భూత్ అధ్యక్షులు స్థానిక నాయకులు కాలనీ వాసులు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగినది.

**In the Court of the**
**VIIAddl. Senior Civil Judge**
**At Vijayawada**
**O.S. No: 261/2023**

**Between:-**
**Abdul Hakeem .... Plaintiff**
**And**
**Bandi Neeraja And Two Others .... Defendants**

**To,**
**Ist Defendant :-**
**Bandi Neeraja, W/o. Bandi Sekhar, Hindu, Aged 40 Years, R/o. D.No.3-127, Flat No.302, Vijayakrishna Heights, Kandukuri Vari Street, Ramavarappadu, Syndicate Bank Colony, Vijayawada Rural Mandal,**
**2nd Defendant :-**
**Bandi Sekhar, S/o. Balaswamy, Indian, Aged 40 Years, R/o. D.No. 3-127, Flat No. 302, Vijayakrishna Heights, Kandukuri Vari Street, Ramavarappadu, Syndicate Bank Colony, Vijayawada Rural Mandal,**
**3rd Defendant :-**
**Sannamanda Vijaya Kumari, W/o. Jujjuvarapu Ananda Rao, R/o. D.No : 36-4-10, Woodpeta, Vijayawada.**

పై నెంబరు దావా నందు 1వ, 2వ, 3వ ప్రతివాదులైన మీకు నోటీసులు జారీ చేయు నిమిత్తం శ్రీ కోర్టు వారు ప్రత్యామ్నాయ సర్వీసుగా పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ చేసియున్నారు. కావున పై దావా నందు 1వ, 2వ, 3వ ప్రతివాదులైన మీరు ది. 14-08-2024న ఉదయం గం. 10-30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని హాజరై అభ్యంతరము ఏమైన ఉన్నచో తెలియజేయగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

వాయిదా తేది : 14/08/2024

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం//

ఇట్లు :-
**టి.వి. నవకుమార్**
అడ్వకేట్
గాంధీనగర్, విజయవాడ - 3
ఫోన్ : 9440109153

**NOTICE**
**IN THE COURT OF THE**
**II ADDL. SENIOR CIVIL JUDGE :**
**VIJAYAWADA**
**I.P.No. 67/2022**

**Between :-**
**Uppala Mahalakshmi ... Petitioner**
**And**
**Dasari Satya Narayana And Others ... Respondents**

**To**
**R-2 : Meesala Hamsavalli @ Vasantha, Wife of Sundara Rao, R/o. Door No. 47-10-13, Lurdh Nagar, Gunadala, Vijayawada.**

పై నెంబరు ఐ.పి.లో పిటీషనరు తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయుమని దాఖలు చేయగా సదరు పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు వంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసును పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది. 23-08-2024కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు విచారణ జరిపి తీర్మానించబడును.

వాయిదా తేది : 23-08-2024

యమ్. స్వాతి, కె. వసంత్ కుమార్
పిటీషనరు తరపు అడ్వకేట్స్
గుంటూరు.

10-8-2024

# పెర్ఫామెన్స్ లో నిత్య నూతనంగా కనిపించే హీరో మహేష్ బాబు - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక టిడిపి కార్యాలయంలో టౌన్ వైడ్ మహేష్ బాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభిమానులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్ కట్ చేసి మహేష్ బాబు అభిమానులకు తినిపించారు. ఎమ్మెల్యే రాము పుట్టినరోజు కేక్ కట్ చేస్తుండగా జిందాబాద్ సూపర్ స్టార్ మహేష్ బాబు.. జై వెనిగండ్ల రాము అంటూ అభిమానులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ తెలుగు సినీ చిత్ర రంగంలో మకుటం లేని మహారాజైన సూపర్ స్టార్ కృష్ణ నట వారసుడిగా సినీ అరంగేట్రం చేసిన మహేష్ బాబు. తండ్రికి తగ్గ తనయుడిగా సినీ రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఒక సినిమాకి వంద శాతం పని చేయమంటే రెండు వందల శాతం పనిచేసే హీరో మహేష్ బాబు గొప్ప నటుడన్నారు. అలాంటి ఒక గొప్ప మహానటుడు, ఒక గొప్ప మనిషి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం తనుకు ఎంతో సంతోషంగా ఉందని రాము అన్నారు. ఈ వేడుకల్లో టిడిపి నాయకులు కొడాలి వినోద్, టౌన్ వైడ్ మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు శివాజీ, కటారి రాంబాబు, పోట్ల శ్రీను, పెద్ద సంఖ్యలో మహేష్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా పిఠాపురం-ఉమర్ అలీషా ట్రస్ట్



**పోలవరం : ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)** మానవ సేవకు ప్రతిరూపం పిఠాపురం ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అని ఐటిడిఏ ఎపిడి నాగేశ్వరరావు అన్నారు గోదావరి వరద ఉధృతితో పెదవాగు ప్రాజెక్టు గండిపడి సర్వం కోల్పోయిన ముంపు గ్రామాల ప్రజలకు ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అండగా నిలిచిందన్నారు వరదలతో వేలేరుపాడు మండలం అల్లూరు నగర్ మేడిపల్లి నారాయణపురం ప్రజలు సమస్తం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు .వీరి పరిస్థితిని తెలుసుకున్న ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ బృందంతో కలసి ఐటిడి అధికారులు ఈ గ్రామాలకు చేరుకుని నిత్యవసర వస్తువులు దుస్తులు దుప్పట్లు మెడికల్ కిట్లు అందజేశారు ఈ సందర్భంగా చీమల వారి గూడెం ట్రస్ట్ కన్వీనర్ కట్ట లక్ష్మి మాట్లాడుతూ వరద బాధితులకు ఉమర్ ఆలీషా ట్రస్ట్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఉమర్ అలీషా ట్రస్ట్ సేవలను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు రాజు బిజెపి నాయకులు కృష్ణ ట్రస్ట్ సభ్యులు పార్థసారథి కరుణా ప్రసాద్ సోదం మంగ తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనుల్లో విధిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలి -కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి,ఆగస్ట్10 (వార్తాప్రభ):**అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అధికారులను హెచ్చరించారు.నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ ఇందిరా గాంధీ పుర%శీ% దగ్గర లో రూ 60 లక్షలతో నూతనంగా నిర్మితమవుతున్న సిమెంట్ రోడ్డు పనులను అయన శనివారం పరిశీలించారు.డివిజన్ అధ్యక్షుడు స్థానిక నాయకులు ఈ రహదారి నిర్మాణంలో నాణ్యత లోపంతో జరుగుతుందని రమేష్ కు ఫిర్యాదు చేయడంతో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అక్కడి నుండే ఈ.ఈ శ్రీనివాస్,డి.ఈ ఆనంద్,ఏ.ఈ పవన్ లతో ఫోన్లో మాట్లాడి రహదారి నిర్మాణ నాణ్యత పై ప్రశ్నించారు.దీనిపై క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ తమకు అందజేయాల్సిందిగా సూచించారు. బస్తిలోని మంచినీటి సమస్యపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ గృహప్రవేశానికి వెళ్లి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకంటే ముందు కాంగ్రెస్ నాయకుడు సాధు ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య,నాగిరెడ్డి,రమేష్,బాకీ, వరహాలస్వామి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల సమస్యకు పరిష్కరాం - శివ చౌదరి.



**కూకట్ పల్లి,ఆగస్టు 10 (వార్తాప్రభ):**ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కేపీహెచ్ బి రమ్య గ్రౌండ్ వద్ద రోడ్డుమీద మట్టి కుప్పలుగా పేరుకుపోయి అక్కడ వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులకు ఇబ్బందిగా మారింది. ఆ ప్రాంత వాసులకు, వాహనదారుల రాకపోకలకు కూడా ఆటంకం ఏర్పడడంతో వారి విజ్ఞప్తి మేరకు కేవలం ఒక గంటలోనే కాంగ్రెస్ యువ నాయకులు శివ చౌదరి, బచ్చు మళ్ళీ, బాబ్జి కుమారులు మట్టి కుప్పలను తొలగింప చేయించి సమస్యను పరిష్కరించారు.దీంతో చిరు వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ రద్దు

కాకినాడ జిల్లా, కాకినాడ డివిజన్, కాకినాడ రూరల్ మండల తహసీల్దారు వారు శ్రీమతి తురుమెళ్ళ రజని శాంతి, భర్త (లేటు) రవి కుమార్ పేర జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ నెం. **FMC012002113693** పై కుమారి తురుమెళ్ళ వైష్ణవి, D/o. (లేటు) రవికుమార్, డోర్ నెం. 9-2-3, LIG 3/1, పిఠాపురం కాలనీ, విశాఖపట్నం - 533003 వారు అభ్యంతరములు తెలుపుతూ సదరు ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్‌ను రద్దు చేయవలసిందిగా గౌరవ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సాగిలి గారికి లేఖ వ్రాసినారు. ఈ లేఖపై గౌరవ జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఈ ఫ్యామిలీ సర్టిఫికెట్‌పై విచారణ జరపవలసిందిగా కాకినాడ రెవిన్యూ డివిజనల్ అధికారి వారిని ఆదేశించియున్నారు. కాకినాడ రెవిన్యూ డివిజనల్ అధికారి వారు సదరు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌పై విచారణ జరిపి సదరు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను రద్దు చేయవలసిందిగా నివేదిక ఇచ్చి యున్నారు. ఆ నివేదిక ప్రకారం గౌరవ కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సాగిలి గారు సదరు తురిమెళ్ళ రజని శాంతి, భర్త (లేటు) రవి కుమార్‌పై జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ నెం. **FMC012002113693** ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఇందు మూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయుచున్నాను.

ఇట్లు
**తురుమెళ్ళ వైష్ణవి, D/o. (లేటు) రవికుమార్, విశాఖపట్నం.**

# నేడు సగర సంఘంలో ఉచిత దంత వైద్య శిబిరం.

## దంత సమస్యలపై అవగాహన కార్యక్రమం

**కూకట్ పల్లి,ఆగస్టు 10(వార్తా ప్రభ):** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ సమీపంలో గల షిరిడి హిల్స్ సగర సంగం కార్యాలయం ఆవరణలో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం దంత సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సాగర సంగం అధ్యక్షులు ఏ.కొండయ్య సాగర్ ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్ సాగర్లో తెలియజేశారు.ఆల్విన్ కాలనీలో గల ఎస్ పి ఎన్ డెంటల్ కేర్ ఆద్వర్యం లో ఆదివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉచిత దంత వైద్య శిబిరంతో పాటు దంత సమస్యల పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డెంటల్ హాస్పిటల్ నిర్వాకులు, డాక్టర్ మల్లికార్జున్ సజ్జన్ శెట్టి, డాక్టర్ కొమ్ముల నిహారిక సాగర్, ఇతర డాక్టర్లు డెంటల్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను వంపిణీ చేయనున్నారని తెలియజేశారు. కాబట్టి నగర సంగం సభ్యులతో పాటు బంధువులు ఈ అవకాశాన్ని సద్వినియోగప రుచుకోవాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

# శాశ్వత అన్నదాన పథకం.. నకు రూ. 10,116/- లు విరాళం అందజేత



**గుడివాడ ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**శనివారం పాటి మీద లో గల శ్రీ భూనీలా సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు నందివాడ మండలం తమిరిశ గ్రామానికి చెందిన కొమ్మూరి వెంకయ్య నాయుడు –నాగమణి దంపతులు.. శ్రీ స్వామి వారు వారి కోరికలను తీర్చినందులకు గాను.. శ్రీ స్వామి వారికి తలనీలాలు సమర్పించి, శ్రీ స్వామివారి దేవస్థానమున అన్నదానమునకు రూ. 10,116/- రూపాయలు విరాళముగా అందజేసి ఉన్నారు. ఈ క్రమంలో వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. శ్రీ స్వామి వారి శేష వస్త్రములు మరియు తీర్థప్రసాదములు అందజేసి మర్యాదలు చేసినట్లు దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి నటరాజన్ షణ్ముగం తెలియజేశారు.

# ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ లబ్ధిదారుల పెండింగ్‌లు తక్షణమే చెల్లించాలి- సీపిఎం



**గుడివాడ ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ లబ్ధిదారుల బకాయిలు తక్షణమే ప్రభుత్వం చెల్లించాలనీ సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు రేపాని కొండ లు మాట్లాడుతూ 2018 -19 సంవత్సరంలో ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ కింద గుడివాడ నియోజకవర్గంలో 10 37 మంది లబ్ధిదారులకు 286 కోట్ల రూపాయలు బకాయి ఆరోజు ఉంది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వాన్ని బకాయిలు ఇమ్మంటే మాకు సంబంధం లేదు ఇది తెలుగుదేశం వాళ్ళు కట్టించిన గృహాలు కాబట్టి చెల్లించుకోకుండా కాలయాపన చేశారు. కాబట్టి ఇప్పుడు తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చింది. 1032 మంది బకాయిలు 286 కోట్ల రూపాయలు చెల్లించాలని లబ్ధిదారులు తరపున డిమాండ్ చేస్తున్నారు. వెంటనే చెల్లించాలి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు రేపాని కొండ లు కోరారు.

# వృద్ధుల ఆశ్రమంలో సీలింగ్ ఫ్యాన్లు

## అందజేసిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్



**గుడివాడ ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)** పట్టణ స్థానిక మందపాడు వార్డులో నిరాశ్రాయుల ఆశ్రమంలో వర్షాల కారణంగా కొన్ని రోజులుగా రెండు సీలింగ్ ఫ్యాన్లు కాలిపోవడంతో వృద్ధులు దోమలతో, గాలి ఆడక ఇబ్బంది పడటంతో వారి సమస్యను గుర్తించి రెండు సీలింగ్ ఫ్యాన్లు అందజేసిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్.. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ సామాజిక వేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్.కె.) మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో గుడివాడ పట్టణంలో మేము చేస్తున్న సేవా కార్యక్రమాల భాగంగా వృద్ధుల ఆశ్రమంలో గత కొన్ని రోజులుగా సీలింగ్ ఫ్యాన్లు కాలిపోవడంతో అక్కడ ఉన్న వృద్ధులు దోమల బెడదతో గాలి ఆడక తీవ్ర ఇబ్బంది పడడంతో అక్కడ ఉన్న వృద్ధులు మాకు తెలియజేయగా వెంటనే స్పందించి మా మేనమామలు యేలిశెట్టి శేఖర్, యేలిశెట్టి రామోజీ గార్ల జ్ఞాపకార్థం రెండు సీలింగ్ ఫ్యాన్ లను వృద్ధులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, చరణ్ , శ్యామ్ బాబాయ్ ఫ్రెండ్ సర్కిల్, మరియు ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు,

# ముగిసిన సర్పంచ్ మరియు కార్యదర్శుల శిక్షతరగతులు




**ఇబ్రహీంపట్నం ఆగస్టు 09(వార్తా ప్రభ ప్రతినిధి):-** మూడు రోజులుగా జరుగుతున్న సర్పంచ్ మరియు కార్యదర్శుల శిక్షణ తరగతులు శనివారం నాడు ముగిసాయి. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్టాత్మకంగా సర్పంచ్ లు మరియు పంచాయితీ కార్యదర్శులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఇవోపిఆర్డి మరియు ఇన్చార్జి ఎంపిడిఓ మనోజ్ మాట్లాడుతూ శిక్షణ తరగతులను మొదటిరోజు ఎంపీపీ పాలడుగు జ్యోత్న ప్రారంభించారని, అందులో భాగంగా పరిపాలన సమావేశం అనే అంశాల పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు.2 వ రోజు కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి హాజరై జూపూడి లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సందర్శించారని తెలిపారు . చివర రోజున వీది దీపాల పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 64, 600 రూపాయలు బోనస్ పంపిణీ



**విస్సన్నపేట ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలోని కొండ పర్వ గ్రామంలో తిరువూరు విజయ మిల్క్ క్లస్టర్ పరిధిలో 64 600 రూపాయలు పాల రైతులకు బోనస్ గా మేనేజర్ టి సాంబశివమూర్తి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 20 24 -20 20 25 సంవత్సరానికి తిరువూరు క్లస్టర్ పరిధిలో 200 పాల సంఘాలకు కోటి 50 లక్షల రూపాయలు బోనస్ గా అందించడం జరిగింది. అన్నారు. బోనస్ అందుకున్న రైతులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## "గురుకుల పాఠశాలలో పేరెంట్స్ నూతన కమిటీ" అధ్యక్షులుగా మందుల కిరణ్



**అడ్డగూడూరు: ఆగస్టు 10 (వార్త ప్రభ )** అడ్డగూడూరు మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో రెండోవ శనివారం సందర్భంగా ప్రిన్సిపాల్ రమా మేడమ్ ఆధ్వర్యంలో నూతన పేరెంట్స్ కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులు గా మందుల. కిరణ్ , ఉపాధ్యక్షుడు డప్పు. యాదగిరి, సెక్రటరీ కూరపాటి .సుమలత, జాయింట్ సెక్రటరీ సిరిపంగి. బాలకృష్ణ , కమిటీ సభ్యులు సంజీవ, భీరయ్య , యాదగిరి, నరసింహ, జనార్ధన్ తదితరులు ఎన్నుకోబడ్డారు.అనంతరం అధ్యక్షుడు మందుల. కిరణ్ మాట్లాడుతూ : నా ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు ,విద్యార్థుల తల్లిదండ్రుల ప్రత్యేక కృతజ్ఞలు తెలియజేశారు.పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు.పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రుల,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న బిజెపి నేత రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 10 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అంజయ్య నగర్,సిద్ధిక్ నగర్ పలు సమస్యలపై స్థానిక డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు తో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ బస్తీలలో పర్యటించి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా ఈ బస్తీలలో డ్రైనేజీ సమస్య,కలుషిత త్రాగునీరు,పాడైన రోడ్లు, ఎలక్ట్రిసిటీ,పారిశుద్ధ్యం, అక్రమార్కులు కబ్జాలకు పాల్పడుతూ ఇష్టారాజ్యంగా భవనాలను నిర్మించడం ఇలా అనేక సమస్యలతో జనం ఇబ్బంది పడుతూ అధికారులకు చెప్పిన, ప్రజాప్రతినిధులకు చెప్పిన ప్రయోజనం లేకుండా పోయిందని రవికుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలుషిత నీరు తాగి అనేకమంది విష జ్వరాలతో బాధపడుతున్నారని తెలుపుతూ స్థానిక జోనల్ కమిషనర్ ని మరియు వాటర్ వర్క్స్,సివరేజ్ బోర్డు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా భారతీయ జనతా పార్టీ తరపున మేము బాధ్యత తీసుకుంటామని బస్తీ వాసులకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్,రవి నాయక్,సంతోష్,సరోజా రెడ్డి, ఆత్మరావ్,బనిసిలాల్,కిషన్ జి, అరవింద్,యాదగిరి,మొదలగు వారు పాల్గొన్నారు

## శిల్పారామంలో అలరించిన వారాంతపు సంస్కృతిక కార్యక్రమాలు

శేరిలింగంపల్లి,ఆగస్టు 10 (వార్తాప్రభ):మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కూచిపూడి, భరతనాట్యం మరియు మొహినియాట్టం నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. కుమారి ధనీషా ధనపాల్ మొహినియాట్టం, కుమారి ఆషిక షణ్ముగం భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి. అర్చన గుత్తి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. బ్రహ్మాంజలి,అదివో అల్లదిగో,శివ పంచాక్షరీ కృష్ణ జనన శబ్దం,గోవర్ధన గిరి ధరి,ధనశ్రీ తిల్లాన,స్వాగతం కృష్ణ మొదలైన అంశాలను అర్చన,సహస్ర,వైష్ణవి, సాయిశ్రీ,మానస,శ్రీహిత,కీర్తన, సింధూర,హైందవి,పర్ణిక, సుధీక్ష,వినూత్న,శాన్వి, హారిణి,వర్ష మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు నిర్మల ప్రభాకర్ మరియు గుడిబండి వెంకట్ రెడ్డి చైర్మన్,జి వీ ఆర్ కల్చరల్ ఫౌండేషన్ విచ్చేసి కళాకారులను అభినందించారు.





# మైలవరం ను వణికిస్తున్న జ్వరాలు

■ జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లో విజృంభిస్తున్న టైఫాయిడ్ ■ గ్రామాల్లో తూతూ మంత్రంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ■ టైఫాయిడ్ వ్యాధి గ్రస్తులకు సర్కార్ దావాఖానాల్లో అందని నాణ్యమైన వైద్యం ■ ప్రైవేట్ హాస్పిటల్,ఆర్ యం పి క్లినిక్ లకు క్యూ కడుతున్న రోగులు ■ నిర్లక్ష్య వైఖరిలో వైద్యరోగ్య శాఖ ఉన్నతాధికారులు.

**మైలవరం ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**జ్వరాలతో మైలవరం,జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాలు వణుకుతున్నా యి.ప్రతికూల వాతావరణంతో పాటు పారిశుద్ధ్య పరిస్థితులు సరిగా లేక... వైరల్, టైఫాయిడ్ కేసులు వేలల్లో నమోదవుతున్నాయి.డెంగీ బాధితులు, అనుమానితులు ఆసుపత్రుల వద్ద బారులు తీరుతున్నారు. గత పదిహేను ఇరవై రోజుల నుంచి వందల సంఖ్యలో జ్వర పీడితులు ప్రైవేట్ ఆసుపత్రులు, ఆర్ యం పి క్లినిక్ లకు క్యూ కడుతున్నా రు.పరిస్థితి ఇలా ఉంటే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికార యంత్రాంగం మాత్రం తూతూమంత్రం సర్వేలతో సరిపెడుతున్నారు.మరోవైపు జిల్లాలో జూలై 31 నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం ను పంచాయితీ రాజ్ శాఖ అధికారులు నామమాత్రంగా నిర్వహించారని ప్రజలు పెదవి విరుస్తున్నారు.మైలవరం నియోజకవర్గంలో ని మైలవరం, జి.కొండూరు,రెడ్డిగూడెం మండలాలతోపాటు ఇబ్రహీంపట్నం మండలాలన్ని టైఫాయిడ్ వణికిస్తుంది. ఈ మండలాల్లో ఏ గ్రామానికి వెళ్లినా ఎదో ఒక ఇంటి లో టైఫాయిడ్ వ్యాధితో పెద్దలు, పిల్లలు మంచంలోనో లేదా ఆయా గ్రామాలలోని ప్రయివేట్ ఆసుపత్రులు, ఆర్ యం పి క్లినిక్ లలోని బెడ్ లపై మూలుగుతూ కనిపిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు డెంగ్యూ, వైరల్ ఫీవర్



లక్షణాలతో ఇబ్బందులు పడిన ప్రజలకు టైఫాయిడ్ మహమ్మారి భయం పట్టుకుంది. ఈ వ్యాధి బారిన పడిన వారు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లినా తగ్గకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రులు , ఆర్ యం పి క్లినిక్ లను ఆశ్రయిస్తున్నా రు.ప్రైవేట్ ఆసుపత్రులు,ఆర్ యం పి క్లినిక్ లలో వైద్యులు రోగులను భయపెడుతూ అవసరం లేకపోయినా రక్త పరీక్షలు చేయించడం,ఖరీదైన మందులు అంటగడుతూ వేలరూపా యలు వాసులు చేస్తున్నారు.ప్రైవేట్ ఆసుపత్రులు,ఆర్ యం పి క్లినిక్ లపై వైద్య ఆరోగ్యశాఖ నిఘా లేకపోవడంతో రోగులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రయివేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేదలు సర్కార్ దావాఖాన లకు వెళితే అక్కడ సరైన వైద్యం అందక నానా అవస్థలు పడుతు న్నారు.మైలవరం సి హెచ్ సి,చంద్రాల, జి.కొండూరు,రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం పిహెచ్ సి లకు వెళ్లిన రోగులకు అక్కడి వైద్యధికారులు నామమాత్రపు పరీక్షలు నిర్వహిస్తున్నారు.రక్త పరీక్షలు చేయడ మే కాని వ్యాధికి తగిన మందులు లేక పోవడంతో రోగులు తీవ్ర నిరాశతో వెనుతిరగాల్సిన పరిస్థితి నెలకుంది. అన్ని జబ్బులకు ఒకే రకమైన మందులు ఇస్తూ సిబ్బంది కాలం యళ్లబుచ్చుతు న్నారు.ఇలా సర్కార్ ఆసుపత్రుల్లో నాన్యమైన వైద్యం,మందులు అందుబాటులో లేక మరోవైపు రోజులు, వారాల తరబడి జబ్బులు నయం కాక పేద ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవు తున్నారు.కనీసం జ్వరంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు జ్వరం ఎంతుందో చూసే థర్మామీటర్ ను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే మెర్క్యూరి కూడా కొన్ని ఆసుపత్రుల్లో లేకపోవడం విశేషం.ఇంత జరుగుతున్నా వైద్యరోగ్య శాఖా ఉ న్నతా ధికారులు నిర్లక్ష్య వైఖరి ఏమిటో స్పష్టమవుతుంది.మరో వైపు వైరల్ ఫీవర్ల బారినపడి జిల్లాలో అక్కడక్కడ పిల్లలు, యువకులు, పెద్దలు సైతం పిట్టల్లా రాలిపోతున్నా కనీసం అధికార యంత్రాలంగానికి చీమ కుట్టినట్లైన లేక పోవడం బాధాకరం.ఇప్పటికయినా ప్రభుత్వం స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించేలా తగిన చర్యలు తీసుకోవారని, ప్రైవేట్ ఆసుపత్రులు,ఆర్ యం పి క్లినిక్ లు, రక్త పరీక్షా కేంద్రాలపై నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కృష్ణా జిల్లా సాహిత్య రంగంలో జాలువారిన ఆణిముత్యం ముదిగొండ!!!

■ సాహితీ మిత్రులు వ్యవస్థాపక అధ్యక్షులు రావి రంగారావు



**మచిలీపట్నం ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)** గత 40 సంవత్సరాలుగా మచిలీపట్నంలో సాహిత్య రంగంలో పేరు గడిచిన ముదిగొండ సీతారావమ్మ మరణం సాహిత్య రంగానికి తీరని లోటు అని అమరావతి సాహితీమిత్రులు సంస్థ అధ్యక్షులు రావి రంగారావు అన్నారు .శనివారం దివంగత ప్రముఖ కవయిత్రి ముదిగొండ సీతారావమ్మ సంతాపసభ మచిలీపట్నం వివేకానంద మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా రావి రంగారావు మాట్లాడుతూ ముదిగొండ సీతారావమ్మ పది సంవత్సరాలు సాహితీ మిత్రుల సంస్థకు కోశాధికారిగా సేవలందించారని ఆమె తన రచనలలో బాల్యంలో సమాజానికి ఉపయోగపడే విషయాలు పై చేసిన కవితలు చైతన్యవంతం చేసినట్లు తెలియజేశారు.మధురకవి ముదిగొండ నాగ మల్లికార్జునరావు భార్యా గా మహిళల సమస్యలపై గళమెత్తిన సీతారావమ్మ మరణం సాహిత్య రంగానికి చీకటి రోజు అని రావి రంగారావు అన్నారు . సభకు అధ్యక్షత వహించిన మచిలీపట్నం సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ గత తరానికి నేటి తరానికి మధ్య తన రచనలు తో అనుసంధానం చేస్తు మహోన్నత కవితలు అందించినవారుముదిగొండ అని అన్నారు .శతవధానం అష్టావధానం లలో ముదిగొండ తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకున్నారని అన్నారు . గుడివాడ సాహితి మిత్రులు సంస్థ అధ్యక్షులు, ప్రముఖ కవి వసుదా బసవేశ్వర మాట్లాడుతూ కృష్ణాజిల్లా సాహిత్య రంగంలో ముదిగొండ తనకంటూ ఒక పేజీని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు .ఆమె రాసిన కవితలు చదివి వినిపించారు. ప్రముఖ రచయిత్రి వారణాసి సూర్యకుమారి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ముదిగొండతో కలిసి అనేక సాహిత్య సభల్లో పాల్గొనే అవకాశం తనకు దక్కిందని ,సాహిత్య రంగంలో జాలువారిన ఆణిముత్యం ముదిగొండ అన్నారు .భారతీయ సాహితీ పరిషత్ అధ్యక్షులు కారుమూరి రాజేంద్రప్రసాద్, బావ తరంగణి ఎడిటర్ భవిష్య మాట్లాడుతూ ముదిగొండ కవితలు నేటి సమాజ స్థితిగతులకు దగ్గరగా ఉండేవని అన్నారు.మరో కవయిత్రి కొమ్మరాజు కనకదుర్గ కన్నీటితో ముదిగొండ పై వ్రాసిన పద్య కవితలు చదివి అశ్రు నివాళులు అర్పించారు.మచిలీపట్నం సాహితి మిత్రులు ఆధ్వర్యంలో ఆమెకుకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు మేడిశెట్టి యోగానంద రావు ,అప్పినీడి పోతురాజు ,రత్నకుమారి ,ముదిగొండకాత్యాయని,ముదిగొండ తేజ,ముదిగొండ ధూర్జటి, న్యాయవాది జొన్నల వెంకట నాగరాజు సాహితిమిత్రులు సభ్యులు,ముదిగొండకుటుంబ సభ్యులు వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీసీ,యాదవ సంఘం నాయకులు ముంగమూరి పోలయ్య మృతి



**మార్కాపురం ఆగస్టు 10:(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీశైల క్షేత్రం లోని యాదవ నిత్యాన్నదాన సత్ర మాజీ ఉపాధ్యక్షులు,శ్రీ కాటమరాజు ఆలయ మాజీ అధ్యక్షులు పోలయ్య యాదవ్ అస్వస్థతకు గురై అపస్మారక దిశలో వెంటిలేషన్ మీద గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం, ఉదయం 11 గంటలకు స్వర్గస్తులైనట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. చింతగుంట్ల గ్రామానికి చెందిన పోలయ్య పశుసంవర్ధక శాఖలో ఉద్యోగం చేస్తూ పదవి విరమణ పొందిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి భార్యను ఎంపీటీసీగా గేలిపించుకుని, మార్కాపురం మండల పరిషత్ అధ్యక్షురాలుగా చేసినటు వంటి మంగమూరి పోలయ్య యాదవ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ లో మార్కాపురం తాలూకాలో ముఖ్య భూమిక పోషించారు. పదవి విరమణ అనంతరం యాదవ ఉద్యోగుల సంఘం నుండి యాదవ సంఘాలకు మారి వివిధ సేవా కార్యక్రమాలలో ముందుండి ఈనాటి యాదవ సంఘం నాయకులు అందరిని కూడా మార్కాపురం డివిజన్ లో తయారు చేసినటువంటి సీనియర్ నాయకులు పోలయ్య యాదవ్ అని



బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ గుర్తు చేసుకున్నారు.. గత 15 సంవత్సరాలుగా శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయంలో అధ్యక్షునిగాను, గౌరవాధ్యక్షులు గాను సేవలందించి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేశారని ఆయన తెలిపారు.. మార్కాపురం డివిజన్ స్థాయి యాదవ సంఘ నిర్మాణంలో వారి పాత్ర మరువలేనిదని పి ఎల్ పి యాదవ తెలిపారు. 2011లో ఏర్పాటు అయినటువంటి బీసీ భవన్ కమిటీలో గౌరవ అధ్యక్షుడుగా ఉండి బీసీల సమస్యల పట్ల అనేకమార్లు సంబంధిత అధికారులను కలిసి సమస్యలను వివరించిన పోలయ్య యాదవ్ చిరస్మరణీయుడని ఇది మార్కాపురం బీసీ సంఘానికి తీరని లోటు అని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్ నివాళులర్పించారు. శ్రీశైల మహా క్షేత్ర యాదవ నిత్య అన్నదాన కమిటీకి ఉపాధ్యక్షులుగా దశాబ్ద కాలం పాటు సేవలందిస్తున్నటువంటి ముంగమూరి పోలయ్య సేవలను పలువురు యాదవులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సొంత ఖర్చులతో సంఘ నిర్మాణానికి పాటుపడుతూ సత్రంలో కూడా నికార్సైన మనిషిగా పేరు సంపాదించుకున్నటువంటి పోలయ్య యాదవ్ మరణం యావత్తు యాదవులకు, బీసీలకు మార్కాపురం ప్రాంతంలో తీరనిలోటని పలువురు పేర్కొన్నారు. బీసీ భవన్ లో పోలయ్య యాదవ్ చిత్రపటానికి పలువురు బీసీ,యాదవ సంఘీయులు నివాళులర్పించారు. వారిలో బీసీ నాయకులు టి పి వెంకటేశ్వర్లు,బుర్రి చిన్న వెంకటేశ్వర్లు, గౌసు సుబ్బారావు,వంకేశ్వరం శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు పిన్నిక శివ కుమార్,మద్దెల సీతారామయ్య,దూదేకుల మస్తానయ్య,బి.కాశీరాజు,నాగం వెంకటేష్,రాంబాబు ముదిరాజ్ తదితరులు నివాళులర్పించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం- బిజెపి నేతలు

### కూకట్ పల్లి 121 - డివిజన్ బిజెపి కార్యవర్గ సమావేశం విజయవంతం.

**కూకట్ పల్లి, ఆగస్ట్10 (వార్తాప్రభ):**కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు అధ్యక్షతన కుకట్ పల్లి 121 డివిజన్ బిజెపి కార్యవర్గ సమావేశం శనివారం విజయవంతంగా నిర్వహించుకున్నారు,ముందుగా పార్టీ ఆఫీస్ పైన జెండా ఆవిష్కరణ కార్యక్రమం తదనంతరం జ్యోతి ప్రజ్వలన, వందేమాతరం గీతాలపన, సంతాప తీర్మానం, ప్రజా సమస్యలపై రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషికై పనిచేయాలని, భవిష్యత్తు కార్యచరణ ప్రకటించుకోవడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు న్యాయబద్ధంగా అర్హులైనటువంటి అందరికీ చేరాలని, పార్టీ యొక్క పటిష్టతకు అందరం సమిష్టిగా కృషి చేయాలని ఈ సమావేశంలో చర్చించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణ పల్లి సూర్యరావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర యువమోర్చా నాయకులు నాయినేని పవన్ కుమార్,మేడ్చల్ జిల్లా కో- కన్వీనర్ యంజాల పద్మయ్య, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్ర ఓబిసి లీగల్ సెల్ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, మెదక్ అసెంబ్లీ ప్రబారి ధర్మ రావు, బిజెపి సీనియర్ నాయకులు నాయినేని పద్మారావు, డివిజన్ పదాధికారులు, యువ మోర్చా, మహిళా మోర్చా, ఓబీసీ మోర్చా ఎస్సీ మోర్చా,మైనారిటీ మోర్చా నాయకులు కార్యకర్తలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ గా విలేకరి గౌస్ ఏకగ్రీవం



**గోనెగండ్ల. ఆగస్టు 10. (వార్తా ప్రభ ప్రతినిధి):**గోనెగండ్లలోని ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ గా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్కూల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విలేకరి గౌస్ ను, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గౌస్ చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల ప్రిన్సిపల్ షాహిన పర్వీన్ కు, ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ సర్పంచ్ రహమతుల్లా,గాజులదిన్నె హనుమంత్, మాపై ఎంతో నమ్మకంతో చైర్మన్ బాధ్యతలను కమిటీ సభ్యుల బాధ్యతలను ఏకగ్రీవం చేసి సహకరించిన ప్రతి ఒక్కరికి రిపోర్టర్ల బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ గతంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు బాగా చదివి మంచి గుర్తింపుని తెచ్చుకున్నారని,అలాగే నూతనంగా ఏర్పడ్డ చైర్మన్ గౌస్ మరియు కమిటీ పాఠశాల సిబ్బందితోను,విద్యార్థుల తల్లిదండ్రులతోనూ,సమిష్టిగా పాఠశాల అభివృద్ధి కోసం,విద్యార్థుల చదువులో మంచి మార్కులు సంపాదించి ముందుకు వెళ్లేందుకు,వారికి కావాల్సిన వసతుల అవసరాల వనరులు సమ కూర్చుట కోసం,బాధ్యతగా పనిచేస్తారని ఆశిస్తున్నామన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ రహమతుల్లా, గంజహల్లి శ్రీనివాసులు, జనసేన గానుగ భాష మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు ఎక్కువ శాతం గ్రామీణ ప్రాంతాల నుండి మోడల్ స్కూల్ లో చేరి ఉన్నారు. అనంతరం విలేఖరి గౌస్ మాట్లాడుతూ ఎంతో బాధ్యతగా నాపై పెట్టిన నమ్మకంతో ఏకగ్రీవంగా చైర్మన్ గా ఎన్నుకోవడంతో అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ పాఠశాలలోని విద్యార్థులు బాగా చదువుకునేందుకుఉపాధ్యాయుల నుండి ప్రతి పిల్లవాడి చదువుపై పర్యవేక్షణను ప్రత్యేక శ్రద్ధతో చొరవతో చూపుతామన్నారు. గతంలో కంటే మరింత శ్రద్ధతో సేవలందిస్తానని తెలిపారు. ఆశయం ఉన్న వ్యక్తి అభివృద్ధి చేస్తాడన్న నమ్మకం విలేఖరి గౌస్ పై ఉందని విలేఖరి గౌస్ చిన్నతనంలో తను చదివింది ఉర్దూ పాఠశాలల్లో చదివి,తెలుగు మీడియంలో చదువును కొనసాగించాడు. విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలపై ఆకర్షితుడై విద్యార్థి సంఘాల నాయకుడిగా , ఏఐఎస్ఎఫ్, ఏఐవైఫ్ జిల్లా జిల్లా కమిటీ సభ్యులుగా మరియు వివిధ ప్రజా సంఘాలలో పనిచేసి విద్యార్థుల సమస్యలపై అలుపెరుగనిపోరాటం చేసిన పట్టు వదలని విక్రమార్కుడు, ప్రజా సేవ చేసేందుకు విద్యార్థి దశ నుండి రిపోర్టర్గా దిశా మార్చుకొని విద్యార్థులకు, ప్రజలకు , సేవచేసేందుకే ప్రజా సమస్యలను , ప్రభుత్వ అధికారులకు తెలిపేందుకు వారధిగా తన కలం బల%శీ%తో వివిధ పత్రికల్లోనూ పనిచేస్తూ , నంద్యాలలో ఏపీఎంఎఫ్ జిల్లా ఉపాయక్షుడుగా ఎన్నికై పని చేస్తూ,రిపోర్టర్లుపై దాడులను ఖండిస్తూ, సొంతంగా ఎలక్ట్రానిక్ మీడియాను ఏర్పాటు చేసుకొని ప్రజల కోసం పనిచేసేందుకు మరింత బాధ్యతను తన భుజస్కంధాలపై భారం వేసుకుంటూ పనిచేస్తున్న విలేకర్ గౌస్ ను గోనెగండ్ల ఏపీ మోడల్ స్కూల్ నూతన కమిటీ చైర్మన్ గా విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు వివిధ పార్టీల నాయకులకు స్వచ్ఛందంగా ఎన్నుకొన్నారు. ఆశయం ఉన్నవాడు అభివృద్ధి చేయగలడు అనే నమ్మకం విలేఖరి గౌస్ కు ఉందని హాజరైన ప్రతి ఒక్కరి నోట వినబడుతున్న మాట అన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188